సాక్షి
నంద్యాల
ఆదివారం । 23 । జూన్ । 2024



మహానందిలో వీకెండ్ సందడి

మహానంది: మహానంది క్షేత్రానికి శనివారం భక్తులు భారీగా తరలివచ్చారు. స్థానిక కోనేర్లలో స్నానాలు ఆచరించి శ్రీకామేశ్వరిదేవి సహిత మహానందీశ్వర స్వామిని దర్శించుకున్నారు.



మద్దిలేటయ్య క్షేత్రం కిటకిట

బేతంచెర్ల: శ్రీలక్ష్మీ మద్దిలేటి నరసింహస్వామి క్షేత్రానికి శనివారం భక్తులు పోటెత్తారు. ఒక్క రోజు ఆలయానికి వివిధ సేవల ద్వారా రూ.3,80,176 ఆదాయం వచ్చింది.



భ్రామరీకి ఊయలసేవ

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల భ్రమరాంబాదేవికి శుక్రవారం అమ్మవారి మూల నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవస్థాన అర్చకులు శాస్త్రోక్తంగా ఊయలసేవ నిర్వహించారు.

కబళిస్తున్న అతిసారం

- చాబోలులో ప్రబలిన డయేరియా
- వాంతులు, విరేచనాలతో వ్యక్తి మృతి
- 34 మందికి చేరిన బాధితుల సంఖ్య
- సీరియస్ కేసులను నందికొట్కూరు, కర్నూలు ఆసుపత్రులకు తరలింపు
- గ్రామాన్ని పరిశీలించిన ఫుడ్‌సేఫ్టీ, అదనపు జిల్లా వైద్యాధికారులు

జూపాడుబంగ్లా: పోతులపాడు పంచాయతీకి మజరా గ్రామమైన చాబోలును అతిసార వ్యాధి వణికిస్తోంది. రోజురోజుకు బాధితుల సంఖ్య పెరుగుతుండటం, ఓ వ్యక్తి మృతి చెందడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. మూడు రోజుల క్రితం గ్రామంలో అతిసారం ప్రబలి 34 మంది వాంతులు, విరేచనాలతో ఆసుపత్రుల పాలయ్యారు. గ్రామానికి చెందిన అతిసారం బాధితుడు నడిపి నాగన్న (45) శనివారం మృతి చెందాడు. గురువారం రాత్రి నుంచి బాధితుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. శనివారం గ్రామానికి చెందిన రంగమ్మ, మరియమ్మ, వెంకటరమణ, నడిపి నాగన్న వాంతులు, విరేచనాల బారిన పడగా నందికొట్కూరు కమ్యూనిటీ హెల్త్ హాస్పిటల్‌కు 108లో తరలించారు. వీరిలో నడిపి నాగన్న పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఇతను గురువారం రాత్రి అతిసారం బారిన పడి అస్వస్థతకు గురి కాగా గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో చికిత్స పొంది కోలుకున్నాడు. శుక్రవారం గ్రామాన్ని సందర్శించిన అదనపు జిల్లా వైద్యాధికారిణి శారదాబాయి, ఆర్బీఎస్కే జిల్లా కోఆర్డినేటర్ కాంతారావునాయక్, వైద్యసిబ్బంది నడిపి నాగన్న ఇంటికి వెళ్లి అతని ఆరోగ్యస్థితిపై ఆరా తీశారు. కొంత నీరసంగా ఉన్న అతను శనివారం ఇంటి వద్ద స్పృహ తప్పి పడివడంతో వైద్య సిబ్బంది 108లో నందికొట్కూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స ప్రారంభించేలోగా మృతిచెందినట్లు బంధువులు తెలిపారు.

కలుషిత నీరా.. ఆహారమా?

చాబోలు గ్రామంలో అతిసార వ్యాధి ప్రబలడానికి కలుషిత నీరా, ఆహారమా అనేది ఇప్పటి వరకు అధికారులు తేల్చలేకపోతున్నారు. సమాచారం అందుకున్న అధికారులు రెండు రోజులుగా గ్రామాన్ని సందర్శిస్తున్నారు. శుక్రవారం జిల్లా పంచాయతీరాజ్‌శాఖ అధికారిణి మంజులవాణి, తాగునీటిశాఖ డీఈ విద్యాసాగర్, ఏఈ నాగేంద్ర తదితరులు మంచినీటి ట్యాంకులు, కాలనీని సందర్శించారు. శనివారం జిల్లా ఫుడ్‌సేఫ్టీ అధికారులు వెంకటరమణ, ఖాసీంవలి గ్రామస్తులు, బాధితులను విచారించారు. బాధితుల్లో చిన్నారులు ఉండటంతో పానీపూరి తినడం వల్ల వచ్చిందా అనే అనుమానం వ్యక్తం కాగా, పెద్దవారు ఎలా అతిసారం బారిన పడతారని గ్రామస్తులు ప్రశ్నించారు. కాగా కలుషితమైన తాగునీటి వల్లే అతి సార ప్రబలి ఉండవచ్చునని ఫుడ్‌సేఫ్టీ అధికారులు చెబుతున్నారు. అలాగే రీజినల్ వాటర్‌ల్యాబ్ శాంపుల్ టెస్టు అధికారిణి సాయిదర్శిని గ్రామంలోని తాగునీటి పథకాల్లోని నీటిని సేకరించి రీజినల్ ల్యాబ్‌కు తీసుకెళ్లారు.





మృతదేహంతో ధర్నా చేస్తున్న ఆందోళనకారులతో మాట్లాడుతున్న ఆత్మకూరు ఆర్డీఓ ఎం. దాసు (ఇన్‌సెట్లో) అతిసారంతో మృతి చెందిన నడిపి నాగన్న (ఫైల్)



బాధితుడికి సూచనలు ఇస్తున్న అదనపు జిల్లా వైద్యాధికారిణి శారదాబాయి

మెరుగైన వైద్య సేవలు ఏవీ?

అతిసార వ్యాధి ప్రబలిన చాబోలు గ్రామంలో జిల్లా అదనపు వైద్యాధికారిణి శారదాబాయి, రాష్ట్రీయ బాలికా శిశుసంరక్షణాధికారి కాంతారావునాయక్ నిత్యం పర్యవేక్షిస్తున్నా అతిసారం బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందడం లేదనే విమర్శలు ఉన్నాయి. వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి గ్రామస్తుల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని వైద్యం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గురువారం అతిసార వ్యాధి బారిన పడిన నాగన్న శనివారం ఉదయం వరకు కొంత మెరుగైన ఆరోగ్యంతో ఉన్నా ఒక్కసారిగా కుప్పకూలిపోయి మృత్యువాతపడటంతో వైద్య సిబ్బంది నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తున్నారు.

మృతదేహంతో ధర్నా

సకాలంలో వైద్య సేవలు అందక నడిపినాగన్న (45) మృతి చెందాడని అతని మృతదేహంతో మృతుడి కుటుంబీకులతోపాటు సీపీఐ నాయకుడు రమేష్, శ్రీనివాసులు, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు దిలీప్‌రాజు, ఎమ్మార్పీఎస్ నాయకుడు స్వాములు, ఎంపీపీ సువర్ణమ్మ జూపాడుబంగ్లా తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సుమారు నాలుగు గంటల పాటు ధర్నా కొనసాగింది. విషయం తెలుసుకొన్న తహసీల్దార్ బాబూ రాజేంద్రప్రసాద్, నందికొట్కూరు సీఐ విజయభాస్కర్ ధర్నా వద్దకు చేరుకొని మృతుని బంధువులు, నాయకులతో మాట్లాడారు. నాగన్న మృతికి కారణమైన వారిని వెంటనే సస్పెండ్ చేయడంతో పాటు మృతుని కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఆత్మకూరు ఆర్డీఓ ఎం. దాసు జూపాడుబంగ్లా చేరుకుని ఆందోళనపై ఆరా తీశారు. వెంటనే చాబోలు వైద్యశిబిరంలో ఉన్న జూపాడుబంగ్లా, పారుమంచాల వైద్యులు గంగాధర్, యశశ్విని రప్పించి నాగన్న మృతికి కారణాలను మృతుని బంధువులకు వివరింపజేశారు. అనంతరం ఆయన ఆందోళనకారుల డిమాండ్లను తెలుసుకుని కలెక్టర్‌కు వివరించారు. నాగన్న మృతికి పరోక్షంగా బాధ్యులైన పంచాయతీ కార్యదర్శులు మంజుల, సామేలును వెంటనే సస్పెండ్ చేయిస్తున్నట్లు ఆర్డీఓ తెలిపారు. అలాగే ఎంపీడీఓ నూర్జహాన్, ఈఓపీఆర్డీ మధుమోహనచక్రవర్తి, తాగునీటిశాఖ ఏఈ నాగేంద్రలకు షోకాజ్ నోటీసులు జారీచేస్తామని చెప్పారు. మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం విషయమై కలెక్టర్‌తో చర్చిస్తామని చెప్పడంతో మృతుని కుటుంబ సభ్యులు ధర్నా విరమించారు. ఎస్ఐలు లక్ష్మీనారాయణ, జయశేఖర్, జగన్‌మోహన్ బందోబస్తు నిర్వహించారు.





చాబోలులో గ్రామ వైద్య శిబిరంలో చికిత్స పొందుతున్న అతిసార బాధితులు

సరైన చికిత్స అందక చనిపోయాడు



మా అన్న నడిపి నాగన్నకు సరైన చికిత్స అందకనే చనిపోయాడు. అతిసారం నుంచి కోలుకున్నా శుక్రవారం మరోమారు జిల్లా వైద్యాధికారులు ఇంటివద్దకు వచ్చి పలకరించినా అతనికి బీపీ, షుగర్ టెస్టులు నిర్వహించి ఆరోగ్యస్థితిని తెలుసుకోలేదు. శనివారం ఉదయం నాటికి ఆరోగ్యం మరింత క్షీణించటంతో మధ్యాహ్నం ఒక్కసారిగా కుప్పకూలి చనిపోయాడు.

– చిన్న నాగన్న, మృతుడి సోదరుడు

నీటి ట్యాంకులు శుభ్రం చేయడం లేదు



గ్రామంలోని తాగునీటి ట్యాంకులు నెలలు తరబడి శుభ్రం చేయడం లేదు. ఓ ట్యాంకుకు పైకప్పు లేకపోవటంతో అందులో కొంగ పడి చనిపోయింది. అది ఎవరూ చూడలేదు. తాగునీరు కలుషితం కావడంతోనే అతిసార వ్యాధి ప్రబలింది. మరో ట్యాంకు వద్ద బోరు లోంచి ట్యాంకులోకి వెళ్లే నీరు కలుషితవుతోంది. మా అమ్మకు కూడా వాంతులు, విరేచనాలు అధికం కావటంతో నందికొట్కూరు ఆసుపత్రిలో చేర్పించా.

– నాగేష్, చాబోలు గ్రామస్తుడు

నిర్లక్ష్యం వద్దు



అతిసారం లక్షణాలు బయట పడితే వెంటనే వైద్యులను సంప్రదించాలి. అతిగా వాంతులు, విరేచనాలు జరిగితే ప్రమాదకరం. ఈ విషయంలో నిర్లక్ష్యం వద్దు. పిల్లలు, వృద్ధుల విషయంలో మరింత జాగ్రత్త అవసరం. ముఖ్యంగా చేతుల శుభ్రత పాటించాలి. పరిసరాలు శుభ్రంగా ఉండాలి. వర్షాకాలంలో తాగునీటి విషయంలో జాగ్రత్తలు పాటించాలి. జిల్లాలో ఎక్కడైనా కేసులు నమోదైతే కట్టడికి చర్యలు తీసుకుంటాం. అధికారులను అప్రమత్తం చేస్తున్నాం.

– డాక్టర్ శారదాబాయి, అదనపు జిల్లా వైద్యాధికారిణి

న్యూస్‌రీల్

మల్లన్న సేవలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి



ఆలయ ఆవరణలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి దంపతులు

శ్రీశైలం టెంపుల్: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిళహరి దంపతులు శనివారం శ్రీశైల శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి అమ్మవార్లనుదర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. మల్లన్న దర్శనార్థం ఆలయానికి విచ్చేసిన న్యాయమూర్తి దంపతులకు ఆలయ రాజగోపురం వద్ద ఈఓ డి. పెద్దిరాజు, ఏఈఓ మోహన్, పర్యవేక్షకులు, అర్చకులు, వేదపండితులు ఆలయ సంప్రదాయ ప్రకారంగా స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తి శ్రీస్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన జరిపించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆలయంలోని ఆశీర్వచన మండపంలో న్యాయమూర్తి దంపతులకు వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనంతో శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. అలాగే రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మదన్ గోపాల్ వ్యాస్ దంపతులు శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

బనగానపల్లె సబ్ రిజిస్ట్రార్‌పై కేసు నమోదు

బనగానపల్లె రూరల్: బనగానపల్లె సబ్ రిజిస్ట్రార్‌తో పాటు డాక్యుమెంట్ రైటర్ రామకృష్ణయ్యపై కేసు నమోదు చేసినట్లు నందివర్గం ఎస్ఐ తిరుపాల్ శనివారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు.. నందవరం గ్రామానికి చెందిన వెంకట రమణ అనే వ్యక్తి ఇదే గ్రామానికి చెందిన దూదేకుల హుస్సేనయ్య వద్ద ఐదు సెంట్ల స్థలాన్ని రూ. 5 లక్షలతో కొనుగోలు చేశారు. అయితే హుస్సేనయ్య ఇదే స్థలాన్ని తన భార్య హుస్సేనమ్మకు బనగానపల్లె సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మళ్లీ తప్పుడు రిజిస్ట్రేషన్ చేశారు. బనగానపల్లె సబ్ రిజిస్ట్రార్‌తో పాటు డాక్యుమెంట్ రైటర్ పత్రాలను సరిగా పరిశీలించకుండా రిజిస్ట్రేషన్ చేయడంతో వెంకటరమణ ఫిర్యాదు మేరకు సబ్ రిజిస్ట్రార్‌తో పాటు డాక్యుమెంట్ రైటర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుపాల్ తెలిపారు.

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 37,500 భూసార పరీక్షలు

కర్నూలు(అగ్రికల్చర్): ఈ ఏడాది ఖరీఫ్, రబీ సీజన్‌లకు కలిపి 37,500 భూసార పరీక్షలు నిర్వహించే విధంగా వ్యవసాయ శాఖ ఉమ్మడి కర్నూలు జిల్లాకు లక్ష్యాలను ఇచ్చింది. కర్నూలు జిల్లాలో 19,500, నంద్యాల జిల్లాలో 18,000 ప్రకారం మట్టి పరీక్షలు నిర్వహిస్తారు. ఆర్‌బీకే ఇన్‌చార్జ్‌లు మట్టి నమూనాలను తీసి ల్యాబ్‌కు పంపుతారు. కర్నూలు జిల్లాకు మట్టి నమూనాలను ఎమ్మిగనూరులోని భూసార పరీక్ష కేంద్రానికి, నంద్యాల జిల్లావి కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో భూసార పరీక్ష కేంద్రానికి పంపుతారు. కర్నూలు జిల్లాలో 466 ఆర్‌బీకేలు ఉండగా.. ఒక్కో ఆర్‌బీకే ఇన్‌చార్జ్ 42 మట్టి నమూనాలు, నంద్యాల జిల్లాలో 411 ఆర్‌బీకేలు ఉండగా... ఒక్కో ఆర్‌బీకే ఇన్‌చార్జ్ 44 మట్టి నమూనాలు సేకరించాల్సి ఉంది.

సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన వసతులు కల్పించండి

- జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు

నంద్యాల: జిల్లాలోని అన్ని సంక్షేమ, గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు సంబంధిత హాస్టళ్ల ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. శనివారం కలెక్టర్ చాంబర్‌లో నంద్యాల జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలు, కల్పిస్తున్న సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశాలు కల్పించి విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత హాస్టళ్ల ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. జిల్లాలో ఉన్న ఏడు అంబేడ్కర్ గురుకుల పాఠశాలలు, ఆరు జ్యోతిరావు పూలే పాఠశాలల్లో సీట్లన్నీ భర్తీ అయి మిగిలి ఉన్న విద్యార్థులను ఎస్టీ హాస్టళ్లలో ప్రవేశానికి సంబంధిత వివరాలను గిరిజన సంక్షేమ అధికారికి సోమవారంలోగా అందజేయాలన్నారు. ఎస్టీ హాస్టళ్లలో 75 శాతం సీట్లు భర్తీ అయ్యాయని డీటీడబ్ల్యూఓ కలెక్టర్‌కు నివేదించగా గురుకుల, సంక్షేమ హాస్టళ్లలో సీట్లు దొరకని విద్యార్థులకు జిల్లాలో ఉన్న 13 ఎస్టీ హాస్టళ్లలో ప్రవేశం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే 38 సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, 34 బీసీ వెల్ఫేర్ హాస్టళ్లలో సీట్లు భర్తీ అయిన విద్యార్థులు ప్రవేశాలు, కల్పిస్తున్న వసతి సౌకర్యాలపై గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. 46 కేజీబీవీ రెసిడెన్షియల్ స్కూళ్లలో ఇంటర్మీడియెట్ సీట్లు మినహా అన్నీ భర్తీ అయినట్లు విద్యాశాఖ జీసీడీఓ కలెక్టర్‌కు నివేదించారు. సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శివప్రసాద్, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మీదేవి, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, జ్యోతిరావు పూలే పాఠశాల ప్రిన్సిపల్ ఫ్లోరమ్మ, జీసీడీఓ నాగసువర్చల పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీనివాసులు

నల్లమలలో ట్రైనీ ఐఏఎస్‌లు

- జంతు జాలం, వృక్షసంపదపై అధ్యయనం

ఆత్మకూరు: ఆత్మకూరు అటవీ డివిజన్‌కు చెందిన బైర్లూటీ నల్లమల అటవీ పరిధిలో శనివారం ట్రైనీ ఐఏఎస్ బృందం పర్యటించింది. ఏపీ దర్శన్ కార్యక్రమంలో భాగంగా నాగార్జున - శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌పై ప్రాజెక్ట్ రిపోర్టు తయారు చేసేందుకు ట్రైనీ ఐఏఎస్ బృందం ఇక్కడికి వచ్చింది. వీరికి జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డితో పాటు అటవీ, ఐటీడీఏ అధికారులు పలు అంశాలపై అవగాహన కల్పించారు. వృక్ష సంపద, అరుదైన జంతువులు, అటవీ ఫల సంపద, చెంచుల జీవన విధానంపై అధికారులను అడిగి ట్రైనీ సిబ్బంది తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ నల్లమల అటవీ ప్రాంతంలో ఎన్నో వృక్ష జాతులు, జంతువులు, జలపాతాలు ఎన్నో ఉన్నాయన్నారు. ముఖ్యంగా జీవ వైవిధ్యానికి నిలయంగా మారిందన్నారు. అడవిలో చెంచు గిరిజనుల జీవన విధానం, ఫల సేకరణ, ఆహారపు ఉత్పత్తులు తదితర విషయాలను ఐటీడీఏ అధికారులు అవగాహన కల్పించారు. గిరిజనులకు ప్రభుత్వం అందుతున్న పథకాలను ఆర్డీఓ దాస్, ఐటీడీఏ పీఓ రవీంద్రారెడ్డి వివరించారు. అనంతరం ఐఏఎస్ బృందం సభ్యులు కళ్యాణి, హిమవంశీ, జగన్నాథం, వినూత్న, భావన, శుభంనూకల్ తదితరులకు కలెక్టర్, జేసీ జ్ఞాపికను అందజేసి సత్కరించారు.



బైర్లూటీ ఎకో టూరిజంలో కలెక్టర్ శ్రీనివాసులు, జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డితో ట్రైనీ ఐఏఎస్‌లు

24న మహిళా కోటా సీట్లకు కౌన్సెలింగ్

డోన్ టౌన్: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన సాధారణ కౌన్సెలింగ్‌లో సీటు రాని, సీటు కేటాయించబడని వారి కోసం ఈ నెల 24వ తేదీన మహిళా కోటా కింద కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు కన్వీనర్, డోన్ ఐటీఐ ప్రిన్స్‌పాల్ ప్రసాద్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20 నుంచి 22వ తేదీ వరకు మూడు రోజుల పాటు దరఖాస్తు అందిన వాటిలో మెరిట్ నంబరు 1 నుంచి 1,021 వరకు కౌన్సెలింగ్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పైన తెలిపిన మెరిట్ లిస్ట్ వారిలో ఎవరికైనా సీటు పొందలేక పోయిన వారు 24వ తేదీ జరిగే కౌన్సెలింగ్‌లో పాల్గొనవచ్చు తెలిపారు.

ఒకేషనల్ ట్రైనర్స్‌కు రెన్యువల్

నంద్యాల(న్యూటౌన్): ఎంపిక చేసిన ఉన్నత పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఒకేషనల్ ట్రైనర్స్‌కు 2024-25 విద్యా సంవత్సరానికి రెన్యువల్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో 58 స్కూళ్లలో ఒకేషనల్ ట్రైనర్స్ పనిచేస్తున్నారు. టైలరింగ్, బ్యూటీషియన్ అండ్ వెల్‌నెస్, ఐటీ తదితర కోర్సుల్లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. గత ఏడాది పని చేసిన స్కూళ్లలో వెంటనే రిపోర్టు చేసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు సర్వశిక్షా అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ లలిత శనివారం తెలిపారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో పని చేస్తున్న వీరికి కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

అట్టహాసంగా 'పట్టా'భిషేకం

- ట్రిబుల్‌ఐటీ డీఎంలో స్నాతకోత్సవ సంబరం
- ఐదుగురికి బంగారు పతకాలు
- 143 మంది విద్యార్థులకు బీటెక్ డిగ్రీ సర్టిఫికెట్ల ప్రదానం
- హాజరైన నీతి ఆయోగ్ సభ్యుడు, జేఎన్‌యూ చాన్స్‌లర్ డాక్టర్ వీకే సారస్వత్

కర్నూలు(సెంట్రల్): కర్నూలు శివారులోని జగన్నాథగట్టుపై ఉన్న ఐఐఐటీడీఎం (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మ్యానుఫాక్చరింగ్)లో ఆరవ స్నాతకోత్సవాన్ని శనివారం అట్టహాసంగా నిర్వహించారు. 2020–24 విద్యా సంవత్సరంలో బీటెక్ కోర్సులు పూర్తి చేసిన 143 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. ఆయా విభాగాల్లో ప్రతిభ చాటిన ఐదుగురికి బంగారు పతకాలు అందజేశారు. ఐఐఐటీడీఎం బోర్డుఆఫ్ గవర్నెన్స్ చైర్మన్, డైరక్టర్ బీఎస్ మూర్తి సమక్షంలో నిర్వహించిన ఈ మహోత్సవానికి నీతి ఆయోగ్ సభ్యుడు, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ చాన్స్‌లర్ డాక్టర్ వీకే సారస్వత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకెళ్లాలన్నారు. చదవడమంటే పాసు కావడం కాదని, సబ్జెక్టుపై సంపూర్ణంగా అవగాహన పెంచుకోవాలని సూచించారు. మంచి మార్కులతో డిగ్రీలు పొందితే ఉద్యోగాలకు కొదవ ఉండదన్నారు. ట్రిబుల్ ఐటీడీఎం డైరెక్టర్ బీఎస్ మూర్తి మాట్లాడుతూ.. ఇక్కడ చదివిన ఎంతో మందికి మంచి సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఉద్యోగాలు వచ్చాయన్నారు. కొందరు మాస్టర్స్ చదవడానికి విదేశాలకు వెళ్లారన్నారు. కళాశాలలో అన్ని రకాల మౌలిక వసతులు ఉన్నాయని, కొద్ది సంవత్సరాల్లోనే దేశంలోనే నంబర్ వన్‌గా కర్నూలు ఐఐఐటీ డీఎం నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

స్నాతకోత్సవంలో సందడి...

స్నాతకోత్సవం సందర్భంగా ట్రిబుల్‌ఐటీ డీఎంలో సందడి నెలకొంది. ప్రొఫెసర్లు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంతోషంతో కనిపించారు. ట్రిపుల్ ఐటీడీఎంలో ఐదు ఇంజినీరింగ్ కోర్సులు ఉన్నాయి. కంప్యూటర్ సైన్స్‌లో పరాస్ యాదవ్, చేబ్రోలు వర్ష టాపర్లుగా నిలిచారు. ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ అండ్ డేటాసైన్స్‌లో విభాగంలో మో హిత్ సింగ్, ఈసీఈ విభాగంలో ఇమ్మడిశెట్టి శ్రీప్రియ, మెకానికల్ విభాగంలో సాయి ఘణాష్యం టాపర్లుగా నిలిచి బంగారు పతకాలు అందుకున్నారు. ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్అండ్ డేటా సైన్స్‌లో 28, కంప్యూటర్ సైన్స్‌లో 83, మెకానికల్ ఇంజినీరింగ్‌లో 32..మొత్తం 143 మంది విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేశారు. వీరిలో కొంతమంది ఉద్యోగాలకు ఎంపిక కాగా, కొందరు మాస్టర్స్ చదవడానికి, మరి కొందరు ఇంటర్న్‌షిప్ చేయడానికి అవకాశాలు దక్కించుకున్నారు.



బీటెక్ పట్టాలు అందుకున్న ఆనందంలో విద్యార్థులు





ఆరు మండలాల్లో వర్షం

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లాలో శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు ఆరు మండలాల్లో వర్షం కురిసింది. కర్నూలు రూరల్‌లో 6.4, కల్లూరులో 6.0, ఓర్వకల్లులో 5.2, కర్నూలు అర్బన్‌లో 5.2, నందవరంలో 3.0, సీ.బెళగల్‌లో 0.2 మి.మీ. ప్రకారం వర్షపాతం నమోదైంది. జూన్ నెల సాధారణ వర్షపాతం 77.7 మిమీ ఉండగా, ఇప్పటి వరకు 136.7 మి.మీ. వర్షం కురిసింది.

పని మనుషులు కావలెను
కర్నూలులో 5 మంది ఫ్యామిలీ గల ఇంట్లో పనిచేయుటకు భార్య, భర్త పని మనుషులు కావలెను.
+ వసతి సౌకర్యం కలదు + మంచి జీతం
సంప్రదించండి॥ ఎల్లారెడ్డి
షాప్ No. 1 to 5 అబ్దుల్లాఖాన్ ఎస్టేట్ కర్నూలు. సెల్: 88869 89991

PGR కావలెను
• Accountant (B.Com exp in construction field) Salary upto 25,000/-
• Sales Executive (exp in construction field) Salary upto 25,000/-
ఆసక్తి గల అభ్యర్థులు 24-06-2024 (సోమవారం) ఉ. 11.00 గంటలకు క్రింది అడ్రస్ నందు సంప్రదించగలరు.
Interview Location: PGR NIRVANA site, 100ft Road, Nandyal Road, Kurnool. Contact Number: 9184331871.

ఘనంగా ఏరువాక సంబరాలు


గుడేకల్‌లో ఎద్దుల పార్వేట నిర్వహిస్తున్న గ్రామస్తులు


పుష్ప-2లో అల్లుఅర్జున్ గెటప్‌తో తగ్గేదిలే అంటున్న యువకులు

• హీరోల గెటప్‌లతో ఆకట్టుకున్న యువకులు

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని గుడేకల్ గ్రామంలో శనివారం సాయంత్రం ఏరువాక సంబరాలు అంబరాన్ని అంటాయి. వృషభాలను అందంగా అలంకరించి పారువేట వందలాది మధ్య ఘనంగా నిర్వహించారు. పారువేటలో వృషభం తెంచిన ఆకులను తీసుకునేందుకు ప్రజలు ఎగబడ్డారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. గ్రామంలో జరిగిన వేడుకల్లో వీరశైవ లింగాయితి రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ వై.రుద్రగౌడ్, పెద్దలు హాజరయ్యారు.

ఆదిరేటి డ్రెస్ మేమేస్తే

ఆదిరేటి డ్రెస్ మేమేస్తే అంటు ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని గ్రామంలోని యువకులు తమకు నచ్చి న హీరోల గెటప్స్‌తో ఊరేగింపుగా వస్తూ ప్రజలను ఆకట్టుకున్నారు. అల్లుఅర్జున్ పుష్ప-2, జూనియర్ ఎన్టీఆర్ దేవర, విక్రమ్‌లో కమల్‌హాసన్ గెటప్‌లో అదరగొట్టారు. ప్లాస్టిక్ సంచులను డ్రెస్‌లుగా కుట్టించుకొని వేసుకోవటం, కత్తులను నోట్లు పెట్టుకొని, గొడుగులు పట్టుకొని యువకుల వేషధారణ అదుర్స్ అనిపించాయి. ఒకే రకం దుస్తులు ధరించి మరికొందరులు యువకులు ఆకట్టుకున్నారు.

ప్యాఫ్టో కో-చైర్మన్‌గా ప్రకాష్‌రావు



కర్నూలు సిటీ: ప్యాఫ్టో రాష్ట్ర కార్యవర్గ సమావేశం శనివారం విజయవాడలో జరిగింది. ఈ సమావేశంలో ప్యాఫ్టో కో-చైర్మన్‌గా ఆప్టా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకి ప్రకాష్‌రావు ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో జిల్లాలో ప్యాఫ్టో ఆధ్వర్యంలో నిర్వహించిన అనేక ఉద్యమాల్లో ప్రకాష్‌రావు కీలకంగా పని చేశారు. ప్రకాష్‌రావు ఎంపికపై ఆప్టా జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సేవలాల్ నాయక్, నంద్యాల జిల్లా అధ్యక్షులు అజీజ్, ప్రధాన కార్యదర్శి రఫీ హర్షం వ్యక్తం చేశార

మల్లన్నకు పల్లకోత్సవం


స్వామి అమ్మ వార్లకు పల్లకీ సేవ

శ్రీశైలం టెంపుల్. శ్రీశైల దేవస్థానంలో శనివారం మూల నక్షత్రాన్ని పురస్కరించుకుని స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి, మూలా నక్షత్రం రోజులలో (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకులు సేవా సంకల్పాన్ని జరిపారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించారు. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో ఉంచి శాస్త్రోక్తంగా షోడశోపచార పూజలు జరిపారు.

ఆగిన అభిమాని గుండె


మృతి చెందిన శ్రీనివాసులు (ఫైల్)

ఆళ్లగడ్డ: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం, గంగుల బిజేంద్రారెడ్డి ఎమ్మెల్యేగా కాలేదని ఓ అభిమాని మనోవేదనకు గురై గుండెపోటుతో మృతి చెందిన ఘటన మిట్టపల్లె గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త అనకల శ్రీనివాసులు (70) సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఓటమి పాలుకావడంతో అవమానంతో బయటకు రాలేదు. చాలా మంది వైఎస్సార్‌సీపీకే ఓటు వేశారు.... ఎలా ఓడిపోమాం అంటూ ఇంట్లో నిత్యం మనోవేదనకు గురయ్యాడు. శనివారం అసెంబ్లీలో చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాన్ కనిపించి జగన్ లేకపోవడం చూసి ఉద్వేగానికి లోనయ్యాడు. ఇంట్లో వారందరిని పట్టుకోని ఏడ్చాడు. వెంటనే పరిస్థితి విషమించి ఛాతిలో నొప్పిగా ఉందంటూ ఇబ్బందులు పడ్డారు. కుటుంబీకులు వైద్యశాలకు తరలించేలోపే మృతి చెందాడు. మృతినికి భార్య లక్ష్మీదేవి, ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్ల ఉన్నారు.

రైల్వే ట్రాక్‌పై గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం


మృతదేహాన్ని పరిశీలిస్తున్న రైల్వే ఎస్‌ఐ అబ్దుల్ జలీల్

మహానంది: నంద్యాల-గిద్దలూరు రైల్వే మార్గంలోని గాజులపల్లె రైల్వే స్టేషన్ సమీపంలో శనివారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. విషయం తెలుసుకున్న రైల్వే ఎస్‌ఐ అబ్దుల్ జలీల్, సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతి చెందిన వ్యక్తి వయస్సు సుమారు 60 ఏళ్ల వరకు ఉండవచ్చని చెప్పారు. రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు స్పష్టంగా తెలుస్తోందని, తల, మొండెం వేరు అయినట్లు అన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేశామన్నారు.

రివైజ్డ్ ప్రొవిజినల్ మెరిట్ లిస్ట్ విడుదల

కర్నూలు (హాస్పిటల్) : ఉమ్మడి కర్నూలు జిల్లాలోని గవర్నమెంట్ మెడికల్ కాలేజీలు, జనరల్ హాస్పిటళ్లు, గవర్నమెంట్ నర్సింగ్ కాలేజీలకు సంబంధించి 30 కేటగిరీల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసేందుకు సంబంధించి రివైజ్డ్ ప్రొవిజినల్ మెరిట్ లిస్ట్ విడుదల చేసినట్లు కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ గత సంవత్సరం నవంబర్ 21న విడుదల అయిందన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల రివైజ్డ్ ప్రొవిజినల్ మెరిట్ లిస్టులు కర్నూలు, నంద్యాల జిల్లాల ప్రభుత్వ వెబ్‌సైట్లు https:// kurnool.ap.gov.in,https://nandyal. ap. gov.in లలో అప్‌లోడ్ చేశామన్నారు. అభ్యర్థులు వారి మెరిట్ వివరాలను సరిచూసుకుని అభ్యంతరాలు ఏవైనా ఉంటే ఈనెల 24 నుంచి 28వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో లిఖితపూర్వకంగా సమర్పించాలన్నారు.

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
సమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. Website: www.shriramfinance.in
బ్రాంచి ఆఫీస్ : డి.నెం. 8-86-9, ఫస్ట్ ఫ్లోర్, ఎల్‌ఐసి ఆఫీస్ ఎదురుగా, కెఇ మాధన్న నగర్, డోన్ - 518222

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది : 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తరువాత (30-11-2022 తేదీ నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద తన రిజిస్టర్డ్ ఆఫీసును మరియు బ్రాంచి ఆఫీస్ : డి.నెం. 8-86-9, ఫస్ట్ ఫ్లోర్, ఎల్‌ఐసి ఆఫీస్ ఎదురుగా, కెఇ మాధన్న నగర్, డోన్ - 518222. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టర్ అయి ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ / ఋణదాతగా పిలిచెదరు)
[illegible]

క్ర. సం.	ఋణగ్రహీత (లు) / సహ-ఋణగ్రహీత (లు) / హామీదారు (లు) పేరు	NPA తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
1	1) ఎస్.కె. నబీసాహెబ్, తండ్రి : ఖాసీం సాహెబ్, హెచ్.నెం. 9-2-8-1, శ్రీనివాసనగర్, డోన్, నంద్యాల జిల్లా - 518222. 2) ఎస్. ఖాజాబీ, భర్త : ఖాసీం సాహెబ్, హెచ్.నెం. 9-2-8-1, శ్రీనివాసనగర్, డోన్, నంద్యాల జిల్లా - 518222. 3) ఎస్. రఫీ సాహెబ్, తండ్రి : బాబా సాహెబ్, హెచ్.నెం. 8-69-3, కొత్తపేట, డోన్, నంద్యాల జిల్లా - 518222	10-03-2023 / Rs. 50,00,000/-	10-06-2024 / ది. 10-06-2024 నాటికి రూ. 27,33,462/- (అక్షరాలా ఇరవై ఏడు లక్షల ముప్పై మూడు వేల నాలుగు వందల అరవై రెండు రూపాయలు మాత్రమే) లోన్ అగ్రిమెంట్ నెం. DHONBTF1805040002

ఆస్తి వివరములు : కర్నూలు జిల్లా, డోన్ సబ్ డిస్ట్రిక్ట్, డోన్ మండలం, డోన్ నగర పంచాయితీ, డోన్ గ్రామ ఆకౌంట్స్, వార్డు నెం. 9, గవర్నమెంట్ బాలుర హాస్టల్ ఏరియా, డోర్ నెం. 9-2-1 దగ్గర, ఎస్.నెం. 924/1. (1) 1396.09 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలమునకు హద్దులు : తూర్పు : కాలనీ రోడ్డు, పడమర : [illegible], ఉత్తరం : కాలనీ రోడ్డు, దక్షిణం : కాలనీ రోడ్డు. (2) 270.80 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలమునకు హద్దులు : [illegible]

[illegible]
సదరు చట్టంలోని సెక్షన్ 13 (13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన ఆతని సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీతా బదిలీ చేయరాదని గమనించగలరు.
తేది : 10-06-2024, ప్రదేశం : డోన్ సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
సమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. Website: www.shriramfinance.in
బ్రాంచి ఆఫీస్ : డి.నెం. 25/586, 1వ ఫ్లోర్, గుప్తా బిల్డింగ్స్, శ్రీనివాస నగర్, నంద్యాల - 518501

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన
[illegible]

క్ర. సం.	ఋణగ్రహీత (లు) / సహ-ఋణగ్రహీత (లు) / హామీదారు (లు) పేరు	NPA తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
1	1) డి. చంద్రశేఖర నాయుడు (మరణించినారు), (ప్రతిపాదిత ఎల్‌ఆర్‌ఎస్ 4 & 5) తండ్రి : డి. ఓబులేసు నాయుడు, హెచ్.నెం. 1-2-102, రామకృష్ణాపురం, కొలిమిగుండ్ల మండలం, నంద్యాల జిల్లా - 518123. 2) డి. భారతి, భర్త : డి. చంద్రశేఖర నాయుడు (లేటు), హెచ్.నెం. 1-2-102, రామకృష్ణాపురం, కొలిమిగుండ్ల మండలం, నంద్యాల జిల్లా - 518123. 3) ఆ. రామాంజనేయరెడ్డి, తండ్రి : ఆ. గంపరెడ్డి, హెచ్.నెం. 3-119, భోగాలకట్ట, నాగరూర్, అనంతపూర్ - 515455. 4) (డి. చంద్రశేఖర నాయుడు గారికి చట్టపరమైన వారసులు) డి. భారతి, భర్త : డి. చంద్రశేఖర నాయుడు (లేటు), హెచ్.నెం. 1-2-102, రామకృష్ణాపురం, కొలిమిగుండ్ల మండలం, నంద్యాల జిల్లా - 518123. 5) (డి. చంద్రశేఖర నాయుడు గారికి చట్టపరమైన వారసులు) డి. నవదీప్, తండ్రి : డి. చంద్రశేఖర నాయుడు (లేటు), హెచ్.నెం. 1-2-102, రామకృష్ణాపురం, కొలిమిగుండ్ల మండలం, నంద్యాల జిల్లా - 518123.	10-04-2023 / Rs. 50,00,000/-	10-06-2024 / ది. 10-06-2024 నాటికి రూ. 64,52,144/- (అక్షరాలా అరవై నాలుగు లక్షల యాభై రెండు వేల నూట నలభై నాలుగు రూపాయలు మాత్రమే) లోన్ అగ్రిమెంట్ నెం. NADY1TF2203100010

ఆస్తి వివరములు : షెడ్యూల్ - 1 : కర్నూలు జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా, ఒక సబ్ డిస్ట్రిక్ట్, కొలిమిగుండ్ల మండలం. [illegible]

[illegible]
తేది : 10-06-2024, ప్రదేశం : నంద్యాల సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
సమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. Website: www.shriramfinance.in
బ్రాంచి ఆఫీస్ : డి.నెం. 40-384, ప్లాట్ నెం. 28 నుండి 36, 2వ అంతస్తు, యూకాన్ ప్లాజా, పార్క్ రోడ్డు, కర్నూలు - 518001

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన
[illegible]

క్ర. సం.	ఋణగ్రహీత (లు) / సహ-ఋణగ్రహీత (లు) / హామీదారు (లు) పేరు	NPA తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
1	1) జి. మదన గోపాల్, తండ్రి : మాదన్న, హెచ్.నెం. 21-194-1, కొండపేట, డోన్, నంద్యాల జిల్లా - 518222. 2) జి. మాధవి, భర్త : జి. మదన గోపాల్, హెచ్.నెం. 21-194-1, కొండపేట, డోన్, నంద్యాల జిల్లా - 518222. 3) జి. రామకృష్ణ, తండ్రి : జి. మాదన్న, హెచ్.నెం. 7-15-8-4, [illegible] నగర్, డోన్, నంద్యాల జిల్లా - 518222	11-05-2023 / Rs. 20,00,000/-	10-06-2024 / ది. 10-06-2024 నాటికి రూ. 33,67,772/- (అక్షరాలా ముప్పై మూడు లక్షల అరవై ఏడు వేల ఏడు వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే) లోన్ అగ్రిమెంట్ నెం. KURN2TF2201310013

ఆస్తి వివరములు : షెడ్యూల్ - 1 : (రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 11203/2017, జింకాల మదన గోపాల్) కర్నూలు జిల్లా, కల్లూరు సబ్ డిస్ట్రిక్ట్, కర్నూలు సిటీ మరియు మున్సిపల్ కార్పొరేషన్, వార్డు నెం. 77, [illegible] కాలనీ, దగ్గర డోర్ నెం. 76/97-210, సర్వే నెం. 357 [illegible] ప్లాట్ నెం. 14కి చెందిన ఆస్తి. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 15, పడమర : ప్లాట్ నెం. 13, ఉత్తరం : 30 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం : సర్వే నెం. 357కి చెందిన భూమి, [illegible] మొత్తం కలిపి 166.66 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము మాత్రమే.
షెడ్యూల్ - 2 : (రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 11202/2017, జింకాల మదన గోపాల్) కర్నూలు జిల్లా, కల్లూరు సబ్ డిస్ట్రిక్ట్, కర్నూలు సిటీ మరియు మున్సిపల్ కార్పొరేషన్, వార్డు నెం. 77, [illegible] కాలనీ, దగ్గర డోర్ నెం. 76/97-210, సర్వే నెం. 357 [illegible]
షెడ్యూల్ - 3 : [illegible]

[illegible]
తేది : 10-06-2024, ప్రదేశం : కర్నూలు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION
■B.Sc, P.B.B.Sc, GNM, DMLT, DOA, DRGA, DIALYSIS, DMST అడ్మిషన్లు జరుగుతున్నవి. సీట్లు పరిమితం, స్కాలర్‌షిప్ సౌకర్యం కలదు. వివరాలకై సంప్రదించండి Aayushman Group Of Institutions. సెల్: 98495 65780. [L-800672]
■ B.Sc. ఫోరెన్సిక్ సైన్స్, అగ్రికల్చర్, AI & ML, డేటాసైన్స్ కోర్సులు. అర్హత: ఇంటర్. Bi.PC /MPC; B.VOC. డైరీయింగ్ & AH; BBA. AVIATION. అర్హత: ఇంటర్ ఏ గ్రూపైనా. అడ్మిషన్లకై సంప్రదించండి. ఆంధ్ర లయోల కాలేజ్, విజయవాడ. ఫోన్: 74166 98395, 78936 74699 [V- 2600]
■ స్కూల్ ఆఫ్ నర్సింగ్: GNM 3 Yrs. గవర్నమెంట్ & మేనేజ్‌మెంట్ సీట్స్ కలవు. అర్హత : ఇంటర్ (సైన్స్ & ఆర్ట్స్ గ్రూప్స్ వాళ్ళకు అవకాశం కలదు). సంప్రదించండి : 92466 75657 [V- 823808]

DMLT ADMISSIONS
■DMLT 2 సం॥ల కోర్సునకు అడ్మిషన్లు జరుగుచున్నవి. Q: ఇంటర్ పాస్ (ఏ గ్రూప్ అయిన) అర్హులైన వారికి స్కాలర్ షిప్ కలదు. మా కాలేజ్ నందు స్టేట్ ర్యాంకులు 1st & 6th to 14th వరకు. # SEEDS కాలేజ్ కమలానగర్, ATP. 9440255034. [A-1253]

ADMISSIONS
■10వ తరగతి/ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకుNursing, MLT, CSE+ MPC గ్రూపులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. హాస్టల్ వసతి కలదు. 82474 57565. [T-2133]

REAL ESTATE
■ వేగంగా అభివృద్ధి చెందుతున్న కర్నూలు సిటీలో ప్లాట్లు, భూములు, ఇండ్లు కొనాలన్నా, అమ్మాలన్నా సంప్రదించండి: జె.వై.శాస్త్రి, సెల్: 96762 11033. [L-795747]

PLOT FOR SALE
■కర్నూలు రామ్‌నగర్ నందు స్కూల్, కాలేజి, హాస్పిటల్, అపార్ట్‌మెంట్‌కు అనుకూలం గల స్థలం అమ్మకానికి కలదు. సం.ప్ర: 89194 98583. [L-792227]
■ కర్నూలు-పంచలింగాల స్కంద గార్డేనియ వెంచర్ డి. బ్లాక్ నందు 30X50 సైజు గల 3.5 సెంట్ల పడమర ఫేస్ ప్లాట్ నెం.12 అమ్మకానికి కలదు. సెల్: 90529 59380. [L-800679]

LAND FOR SALE
■2.5 ఎకరముల పొలము కర్నూలు- ఉల్చాల రోడ్డులో పాపమ్మ గుడికి 1కిలో దూరములో మరియు చెన్నయ్ సూరత్ హైవేకి దగ్గరలో అమ్మకమునకు కలదు. ఫోన్: 93914 28879. [L-800654]
■ 12ఎ॥ నందికొట్కూరు, 1 ఎ॥ గని మంచాల కట్ట, 5.5 ఎ॥ మిద్దుర నాగలూటి, 5 ఎ॥ తిప్పాయిపల్లి, మార్కపురం హైవే 70 సెంట్లు & Hyd-RR మాడు గల 3 ఎ॥. ఫోన్: 8639314823, 9703377881 [HA-13684]

HOUSE FOR SALE
■ కర్నూలు-ఏ.క్యాంప్ చాణక్యపురి కాలనీ ఇంటి.నెం: 46/1-ఎం-22-ఎ. 5.1/2 సెంట్లలో 5 పోర్షన్లు గల ఇల్లు అమ్మకానికి కలదు. సం.ప్ర: 9440465133. [L-800677]

■ కర్నూలు-శరీన్‌నగర్ దక్షిణము 1.1/4 సెంట్లలో క్రింద 1 పోర్షన్, పైన సింగిల్ పోర్షన్ గల ఇల్లు అమ్మకమునకు కలదు. ఫోన్: 8341712438. [L-800676]
■ ఇల్లు అమ్మబడును: 2BHK (ఇ.నెం: 303, 3వ ఫ్లోర్, సాయి సిరి రెసిడెన్సీ, బృందావన్ నగర్) నందికొట్కూరు రోడ్డు, కర్నూలు. నో బ్రోకర్స్. సం.ప్ర: 99481 23233. [L-795725]
■ తూర్పు-ఉత్తరం కార్నర్, నూతనంగా నిర్మించిన Duplex House (G+2) Fullly furnished (3000 sft) నంద్యాల చెక్‌పోస్ట్ దగ్గర, వినాయక గుడి వెనుక భాగములో అమ్మకమునకు కలదు. Bedrooms 5 No.s, Halls 3No.s, Corridors 3No.s, Car Parking, Bore కలవు. సం.ప్ర: 9440282771, 9703741054. [L-800664]

LEASE / RENT
■కర్నూలు-ప్యాపిలి రోడ్ ఏనుగుమర్రి హైవేకు మెయిన్ రోడ్డుకు రాజస్థాన్ దాభా ప్రక్కన 2.75 ఎకరాల స్థలం లీజుకు ఇవ్వబడును. బోరు సౌకర్యం. దాభాలకు, రెస్టారెంట్స్‌కు, హోటల్స్‌కు, నర్సరీలకు అనుకూలం. సెల్: 9866026753, 9247228795. [L-792246]

SERVICES
ASTROLOGY
■ రుద్ర నాడీ జ్యోతిష్యాలయం. మీ బొటన వేలి గుర్తును బట్టి, పుట్టిన తేదీ ఆధారంగా మీ యొక్క భవిష్యత్తు చెప్పి పరిష్కారం చూపబడును. సాయిబాబా గుడి దగ్గర, పాతబస్టాండ్, కర్నూలు. 8309209485. [L-792241]

HEALTH CARE
GENERAL & LAPROSCOPIC SURGEON
■KGN మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, KVR గార్డెన్, వడ్డేగేరి, కర్నూలు. ఆరోగ్య శ్రీ ద్వారా అపెండిక్స్, మొలలు, హెర్నియా, థైరాయిడ్, కాలికి క్లోమాలు, ఆర్థోపెడిక్, యూరాలజీ,ENT, సర్జికల్ గ్యాస్ట్రో, మొ॥ శస్త్ర చికిత్సలు చేయబడును. 93463 48653 [L-792221]

PHYSICIAN
■డా॥కె.చంద్రమౌళీ రెడ్డి, Gen. MED, IDCCM, జనరల్ ఫిజిషియన్, ఫెలో ఇన్ క్రిటికల్ కేర్ యూనిట్, అడ్రస్: శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. సెల్: 88970 87874. [L-792224]

ORTHOPEDIC SURGEON
■డా॥యస్.రవితేజ రెడ్డి, M.S., (ORTHO) (KMC మణిపాల్) ఎముకలు, నరములు, వెన్నెముక & కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స నిపుణులు. శిరీష పాలీ క్లినిక్, అపోలో హాస్పిటల్ ప్రక్కన, 3వ లైన్, N.R.పేట, కర్నూలు. 08518 - 228666, 83412 98666. [L-795729]

AYURVEDIC
■డా॥M.మహిపాల్, M.S.,(AYU) పైల్స్, ఫిస్టులా, ఫిషర్‌కు ఆయుర్వేద క్షార సూత్ర ద్వారా శాశ్వత పరిష్కారం. ప్రతి నెల 2వ మరియు 4వ ఆదివారం చూడబడును. శ్రీ వెంకటసాయి ఆయుర్వేదిక్ హాస్పిటల్, వి.ఆర్.కాలనీ, కర్నూలు. ఫోన్: 99599 49739. [L-795746]

UNANI
■దీర్ఘకాలిక క్యాన్సర్, కిడ్నీ మరియు గుండె నొప్పి, మంట, చిన్న పిల్లల పోలియో వ్యాధులకు యునాని మందుల ద్వారా చికిత్స చేయబడును. సం.ప్ర: M.d.షఫీహకీమ్, కర్నూలు. సెల్: 93970 11918. [L-792225]

GYNECOLOGY
■డా॥ కె.అరవింద MBBS, DNB, OBG గర్భిణీ మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు. 2PM To 5PM & 5 PM-9PM. శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు.88970 87874 [L-792223]

WANTED
■ పెస్ట్ కంట్రోల్ కంపెనీ నందు పని చేయుటకు సర్వీస్ బాయ్స్ కావలెను, వెహికల్ తప్పనిసరి, అర్హత: 10th, జీతం: రూ. 15,000/- సం॥ ✆ 94945 69895 [B-160]
■రాయలసీమ ఎడ్యుకేషనల్ సర్వీసెస్‌లో పనిచేయుటకు లేడి టెలికాలర్స్ కావలెను. అ: ఇంటర్/డిగ్రీ, జీతం: 8 నుంచి 10,000/-+ఇన్సెంటివ్స్. సం.ప్ర: సెంట్రల్ ప్లాజా, కర్నూలు. సెల్: 9010742455. [L-792247]
■రామకృష్ణా విద్యాలయం స్కూల్ మద్దూర్ నగర్ కర్నూలు నందు PRIMARY Up to VI Class వరకు MATHS టీచర్ కావలెను. సెల్: 9440362988. [L-453]
■కర్నూలు నగరంలోని జూనియర్ కాలేజీలో ఇంగ్లీష్ బోధించుటకు M.A(English) పూర్తిచేసి, అనుభవం కలిగిన స్త్రీ అభ్యర్థి కావలెను. సెల్: 7330924873, 9885485281. [L-800680]
■డెలివరీ బాయ్స్ కావలెను: టూవీలర్ బైక్ కంపల్సరీ మరియు మార్కెటింగ్ చేయుటకు అమ్మాయిలు కావలెను. సం.ప్ర: 9951597247, 9885252221. [L-792243]
■ప్రముఖ నర్సింగ్ కాలేజ్ నందు అనుభవజ్ఞులైన లేడి వార్డెన్ మరియు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఆసక్తి కలవారు సం.ప్ర: 9000683129, 9676340910. [L-456]
■నర్సింగ్ కాలేజ్ నందు టీచింగ్ కొరకు B.Sc మరియు M.Sc నర్సింగ్ స్టాఫ్ కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 9849565780. [L-800673]
■ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు వాటర్ గీజర్ టెక్నీషియన్ కావలెను. మంచి జీతం కలదు. సం.ప్ర: నంద్యాల, కర్నూలు. సెల్: 99858 25581, 93921 89251. [L-792234]
■ప్రముఖ షాపింగ్ మాల్స్ మరియు సినిమా థియేటర్ నందు వర్క్ చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. సం.ప్ర: 80088 69176, 90630 64082, 95733 71377. [L-792239]
■హోల్ సేల్ బుక్ షాప్ నందు పనిచేయుటకు 30సం॥లోపు అబ్బాయిలు కావలెను. జీతం:7,000/-, డ్యూటీ: 8గంటలు, కర్నూలు నగరవాసులకు ప్రాధాన్యత. అడ్రస్: షిర్డీ సాయిబుక్ డిపో, ఆర్యన్ బ్యాంక్ లోపల, పాతబస్టాండ్, కర్నూలు. సెల్: 9848220610. [L-792244]
■అర్జెంటుగా కావలెను: నంద్యాల జిల్లా బనగానపల్లె నెహ్రూ హై స్కూల్ నందు ప్రైమరీ, మిడిల్, హై స్కూలు సెక్షన్‌లలో పనిచేయుటకు హిందీ టీచర్లు పిఇటిలు, హాస్టల్ వార్డెన్లు, కేర్ టేకర్లు కావలెను. సం.ప్ర: 6302026495, 9440232715, 9441056875. [L-792240]
■Wanted Teacher(W) To Teach Maths(E.M) to All Classes. Global E.M. School, Budhwarapeta, Kurnool. cell: 85559 26418. [L-792245]
■Wanted Physics, Chemistry, Zoology Faculties and Lady Warden for Junior College, Kurnool. Cell: 8500780180, 9581574738. [L-792238]
■Wanted Experienced Hindi Teacher to Teach From Class VI to X. Interested Candidates can attend Interview on 24.06.2024 at 10AM. Contact: THE ORION SCHOOL, Sri Sainath Nagar, Near Gooty Flyover, Kurnool. cell: 9246922675. [L-800674]
■Wanted Teachers to Teach Lower & Higher Section for All Subjects and Hostel Warden(Male). CONT: R.R.High School, Maddur Nagar, Kurnool. Cell: 94402 90162. [L-792237]
■WANTED LECTURERS: MATHS, COMPUTER, MANAGEMENT, ELECTRONICS, PHYSICS, BOTANY, ZOOLOGY, CHEMISTRY, COMMERCE, ENGLISH, TELUGU, SANSKRIT CONTACT: SRI VIJAYADURGA DEGREE COLLEGE, KURNOOL. CELL: 9346740585. SEND RESUME svdcknl1993@gmail.com. [L-800670]
■REQUIRED TEACHERS FOR BIOLOGY AND MATHS FOR HIGHER CLASSES. GOOD SALARIES AND FREE FOOD. CALL 9110557746. [A-3239]
■ Wanted Teachers.1) Katarukonda (D)Krishnagiri M, Dhone.Ph:63051 73631, 2).BethapalliVillage(D) Davanakonda M, kodumoor. Ph:83175 14934, 3). Oxford school Santhosh nagar, Kurnool. Ph: 9100589912. [HA-14398]
■ Wanted Male Academic Principal in a Reputed Educational Organisation. Age: 30 to 45years. Qualification Graduation Salary Upto: 30,000/- Location: Kurnool, Contact: 9248733342 [G-5470]
■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి + భోజనం జీ:18K. ఫోన్: 9640258899/9640468899 [H-799894]
■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీ/ పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15000-40000,ఫ్రీరూం+భోజనం.HYD. 6309020999 [HA-273]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
70750 09165
70750 09185